ములుగులోని పోలింగ్ స్టేషన్ వద్ద క్యూలో నిల్చున్న పట్టభద్రులు

ములుగు రూరల్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న ములుగు ఎస్పీ శబరీశ్

భూపాలపల్లి రూరల్ : ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

చిట్యాల : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

ఏటూరునాగారం : ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

పోలింగ్ ప్రశాంతం

- ఉత్సాహంగా ఓటేసిన పట్టభద్రులు
- ములుగులో 74.54శాతం, భూపాలపల్లిలో 73.62 శాతం పోలింగ్ నమోదు
- ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్లు, ఇలా త్రిపాఠి, భవేశ్‌మిశ్రా
- బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీలు కిరణ్‌ఖరే, శబరీష్
- పోలింగ్ సరళిని తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్, మాజీ ఎమ్మెల్యే గండ్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు జ్యోతి

ములుగు, మే 27 (నమస్తే తెలంగాణ) / భూపాలపల్లి రూరల్: ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పట్టభద్రులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రారంభమైంది. దివ్యాంగ పట్టభద్రులు తమ బంధువుల సహాయంతో పోలింగ్ కేంద్రాలకు ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో చేరుకున్నారు. చంటి పాపలతో తల్లులు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. 4గంటల లోపు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లను సాయంత్రం వరకు ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అవకాశం కల్పించారు.

ములుగు జిల్లాలో..

ములుగు జిల్లాలో 74.54శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం నుంచి సాయంత్రం 4గంటల వరకు 7,677 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొమ్మిది మండలాల్లో 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా జిల్లాలో ఓటింగ్ మందకొడిగా సాగింది. 10,299 మంది ఓటర్లకు 7,677 మంది ఓటు వేశారు. ఇందులో పురుషులు 4,975 మంది కాగా, స్త్రీలు 2,702మంది ఉన్నారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు 10.31శాతం ఓటింగ్ నమోదు కాగా, 12 గంటల వరకు 31.99 శాతం, మధ్యాహ్నం 2గంటలకు ఓటింగ్ పుంజుకొని 56.82శాతంగా నమోదైంది. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 74.54 శాతం ఓటింగ్ నమోదైంది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు జిల్లా కేంద్రంలోని 195వ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం కలెక్టరేట్‌లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు.

భూపాలపల్లిలో..

భూపాలపల్లి నియోజకవర్గంలో 73.62 శాతం ఓటింగ్ నమోదైంది. నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన 16 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 12,535 మందికి 8,669 మంది పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 5,446 మంది పురుషులు, 8,669 మంది స్త్రీలు ఉన్నారు.ఉదయం 10 గంటల వరకు 7.89 శాతం, మధ్యాహ్నం 12 గంటల వరకు 27.69 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 50.52 శాతం, సాయంత్రం 4 గంటల వరకు 69.16 శాతం పోలింగ్ నమోదైంది. కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పట్టభద్రులతో మాట్లాడారు. భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి ఓటు వేశారు.

ములుగు మండలంలో..

ములుగురూరల్ : ములుగు మండలంలో ఏర్పాటు చేసిన నాలుగు పోలిగ్ కేంద్రాల్లో 72.22శాతం పోలింగ్ నమోదైంది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్యూలో నిల్చుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. సెక్టార్, జోనల్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు ఉండగా 195 పోలింగ్ కేంద్రంలో 827కి 598మంది, 196పోలింగ్ కేంద్రంలో 753మందికి 530, 197 పోలింగ్ కేంద్రంలో 865 మందికి 638మంది ఓట్లు వేశారని తెలిపారు. జంగాలపల్లి పోలింగ్ కేంద్రం సెక్టార్, జోనల్ అధికారి సదానందం మాట్లాడుతూ మొత్తం 646 మందికి 478 మంది ఓట్లు వేసినట్లు చెప్పారు. అలాగే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటాపూర్ మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాలను ఎస్పీ శబరీశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల సరిహద్దుల వెంట పోలీస్ పార్టీ బలగాలతో బందోబస్తు చేపట్టి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. ఆయన వెంట సీఐ రంజిత్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వాజేడు : దివ్యాంగురాలిని వీల్‌చైర్‌లో కేంద్రంలోకి తీసుకెళ్తున్న జీపీ సిబ్బంది

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం : మండలకేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 1,125 ఓటర్లకు 901 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.01 శాతం పోలింగ్ నమోదైంది. సీఐ రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్ బందోబస్తు ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

మంగపేటలో..

మంగపేట : మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 76శాతం నమోదైంది. మంగపేట 207లో 906 ఓట్లకు 645 ఓట్లు పోలయ్యాయి. రాజుపేటలో 326 ఓట్లకు 247 ఓట్లు పోలయ్యాయి. ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి : మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం పరిధిలో 694 పట్టభద్రుల ఓట్లుండగా 538 ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు. 77.5శాతం ఓటింగ్ నమోదైనట్లు చెప్పారు.

వాజేడులో..

వాజేడు : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో 555 మంది పట్టభద్రులకు 426 మంది ఓటు వేశారు. 76.75 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ శ్రీరాముల శ్రీనివాస్ క్యూలైన్లను పరిశీలించి ఓటర్లకు ఇబ్బందులు కలగకుండాచూశారు. దివ్యాంగులను పంచాయతీ సిబ్బంది వీల్‌చైర్లలో కేంద్రంలోకి తీసుకెళ్లి ఓటు వేయించారు.

గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1,256 మంది ఓటర్లకు 900 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహసీల్దార్ సృజన్‌కుమార్ తెలిపారు. మండలంలో 71.65శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన చెప్పారు. ములుగు డీఎస్పీ రవీందర్ పోలింగ్ కేంద్రాన్ని సీఐ శంకర్, ఎస్సై కమలాకర్‌తో కలిసి సందర్శించారు.

వెంకటాపూర్‌లో..

వెంకటాపూర్ : మండలంలోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 1,308 పట్టభద్రుల ఓటర్లకు 944 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పీ శబరీశ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. మండలంలో 72 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ సదానందం తెలిపారు. ఎస్సై చల్లా రాజు బందోబస్తు నిర్వహించారు.

గోవిందరావుపేట : పోలింగ్ సరళిపై సీఐని అడిగి తెలుసుకుంటున్న డీఎస్పీ రవీందర్

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం : మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 294 మందికి 227 మంది ఓటు వేశారు. 77.21 శాతం పోలింగ్ నమోదైంది.

వెంకటాపురం(నూగూరు)లో..

వెంకటాపురం(నూగూరు) : ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండలంలో 81 శాతం ఓటింగ్ నమోదైంది. 743 మంది ఓటర్లకు 701 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆలుబాకలో 162 మంది, మండల కేంద్రంలోని జిల్లా పరిసత్ పాఠశాలలో 443 మంది ఓటు వేశారు.

చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లో..

చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని 218, 219 పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు. ఓటు నమోదు సరళిని పర్యవేక్షించారు. డీఎస్పీ సంపత్‌రావు, సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పర్యవేక్షించారు. చిట్యాల, మొగుళ్లపల్లి పోలింగ్ కేంద్రాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పోలింగ్‌ను చిట్యాల 73.9 శాతం, మొగుళ్లపల్లిలో 75.6శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ మొయినుద్దీన్ తెలిపారు.

గణపురంలో..

గణపురం : మండలంలో 1,781 మంది ఓటర్లకు 1,325 ఓటు హక్కు వినియోగించుకోగా 74.43 శాతం పోలింగ్ నమోదయింది. పోలింగ్ సరళిని కలెక్టర్ భవేశ్‌మిశ్రా పరిశీలించారు. వారి వెంట ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ మురళీధర్ రావు ఉన్నారు. డీఎస్పీ సంపత్‌రావు ఆధ్వర్యంలో ఎస్సై సాంబమూర్తి సిబ్బందితో పర్యవేక్షించారు.

టేకుమట్లలో..

టేకుమట్ల : మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 940 మంది పట్టభద్రులకు 697 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 74.14 శాతం పోలింగ్ అయినట్లు తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఎన్నికల సరళిని డీఎస్పీ సంపత్‌రావు, చిట్యాల సీఐ మల్లేశ్‌యాదవ్ పరిశీలించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్యే సత్యనారాయణరావు సరళిని అడిగి తెలుసుకున్నారు.

ములుగు రూరల్ : సామగ్రి ఇచ్చేందుకు వస్తున్న సిబ్బంది

బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు

ములుగురూరల్/ భూపాలపల్లి రూరల్, మే 27 : ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ అనంతరం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్స్‌లతో పాటు ఎన్నికల సామగ్రిని సోమవారం సాయంత్రం రిసీవింగ్ కౌంటర్‌లో అందజేశారు. చెక్‌లిస్ట్ ప్రకారం బ్యాలెట్ బాక్స్‌లతో పాటు పోలింగ్ సామగ్రిని బూత్‌ల వారీగా అధికారులకు తిరిగి అందించారు. అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను పార్టీల నాయకుల సమక్షంలో సీల్ వేసి ఆర్టీసీ కార్గో వాహనంలో నల్లగొండ జిల్లా కేంద్రానికి తరలించారు.

భూపాలపల్లి రూరల్ : ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో బ్యాలెట్ బాక్స్‌కు సీల్ వేస్తున్న ఎన్నికల సిబ్బంది

రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయం

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, మే 27 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుస్తున్నాడని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ విద్యావంతులు, మేధావులు నిజాయితీపరుడైన రాకేశ్‌రెడ్డి గెలుపును కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి, బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ యాదవ్, కౌన్సిలర్లు కొత్త హరిబాబు, జక్కం రవికుమార్, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, ఎడ్ల మౌనికా శ్రీనివాస్, మేకల రజితా మల్లేశ్, నూనె రాజు, మాడ కమలా లక్ష్మీరెడ్డి, ముంజంపల్లి మురళీధర్, మంగళపల్లి తిరుపతి, బానోత్ రజితా జుమ్ములాల్, బద్ది సమ్మయ్య, ఆకుదారి మమతా రాయమల్లు, నాయకులు బీబీ చారి, బండారి రవి, మామిడి కుమార్, పోలవేణి అశోక్, మాడ హరీశ్‌రెడ్డి, గడ్డం కుమార్‌రెడ్డి, మచ్చ భద్రయ్య, శేఖర్, శ్రీకాంత్ పటేల్, రాకేశ్, టీబీజీకేఎస్ బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఓటేసిన నాయకులు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవారెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గండ్ర గౌతంరెడ్డి, గండ్ర వైశాలి, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.


కృష్ణకాలనీ : భూపాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న గండ్ర వెంకటరమణారెడ్డి, పక్కన దివ్యాంగుల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ వాసుదేవారెడ్డి

మంగపేట : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్సై రవికుమార్

తాడ్వాయి : ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న పట్టభద్రులు

వెంకటాపురం (నూగూరు) : బారులు తీరిన పట్టభద్రులు


కన్నాయిగూడెం : ఓటువేసేందుకు లైన్లో ఉన్న పట్టభద్రులు

గణపురం : ఓటు హక్కును వినియోగించుకున్న దివ్యాంగుడు

ములుగురూరల్ : ములుగులోని పోలింగ్ కేంద్రం వద్ద చంటి బిడ్డను ఎత్తుకొని ఆడిస్తున్న కానిస్టేబుల్ చైతన్య

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్లు పోయినవి
అన్నమనేని అప్పారావు, S/o. **దేవేందర్ రావు,** R/o. గ్రా.: చెన్నారం, మం. వర్ధన్నపేట, Doc. No. 87/2006, వ్యవసాయ భూమి SRO వర్ధన్నపేట, గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లు చెన్నారం నుండి వర్ధన్నపేటకు వెళ్లే మార్గ మధ్యలో పోయినవి. దొరికినవారు సంప్ర.
9652605579

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

WANTED
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

దెబ్బతిన్న పంటల పరిశీలన

గణపురం, మే 27 : అకాల వర్షాలతో మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంట, ధాన్యాన్ని సోమవారం కేంద్ర ఆహార, పౌర సరఫరాల మంత్రిత్వ శాఖ అధికారులు పరిశీలించారు. పంట చేతికందే దశలో రైతులు పంట నష్టపోయిన విషయం తెలుకుని కేంద్ర ఆహార, పౌరసరఫరాల మంత్రిత్వ శాఖ సీనియర్ అసిస్టెంట్ వాసుదేవ్, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ దీప్లానాయక్, భారత ఆహార సంస్థ మేనేజర్ నర్సింగరావు, డీసీఎస్‌వో రాఘవేంద్ర గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్‌తో కలిసి పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న వరి, మొలకెత్తిన ధాన్యంపై నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న అధికారులు

హనుమాన్ భక్తులకు అన్నదానం

కృష్ణకాలనీ, మే 27 : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి-శోభ దంపతులు 2500 మంది హనుమాన్ మాల ధారులకు మహా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఆంజనేయ స్వామికి చందనాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 27వ వార్డు అధ్యక్షుడు కర్నంపల్లి శేఖర్, నాయకులు మల్లేశ్, క్రాంతి కుమార్, గురు స్వాములు సమ్మయ్య, కోటి, గోవిందుల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


భోజనాలతో వస్తున్న హరీశ్‌రెడ్డి-శోభ దంపతులు

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి

ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య

వాజేడు, మే 27 : వర్షాకాలంలో వైద్యశాలలు, పీహెచ్‌సీల్లో ఆకస్మికంగా కరెంటు సరఫరా నిలిచిపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య అధికారులకు సూచించారు. సోమవారం ఆయన మండలకేంద్రంలోని పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో ఎన్ని ఇన్వర్టర్లు ఉన్నాయి? అవి పనిచేస్తున్నాయా? అని వైద్యాధికారి కొమరం మహేందర్‌ను అడిగి తెలుసుకున్నారు. పనిచేయని ఇన్వర్టర్లు ఉంటే రిపేర్ చేయించాలని, అసలే లేకపోతే జిల్లా ఆఫీస్‌కు లెటర్ పెట్టాలని వైద్యాధికారికి సూచించారు. అనంతరం రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలందించాలన్నారు.

పశువుల రవాణాను అడ్డుకున్న పోలీసులు

వెంకటాపురం(నూగూరు), మే 27 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి హైదరాబాద్‌కు డీసీఎం వ్యాన్‌లో తరలిస్తున్న పశువులను పోలీసులు మండల కేంద్రంలో పట్టుకున్నారు. ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని శివాలయం సెంటర్‌లో సోమవారం వాహన తనిఖీలు చేస్తుండగా చర్ల నుంచి వస్తున్న డీసీఎం వ్యాన్‌ను ఆపి చూడగా 26 పశువులు ఉన్నాయి. అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వెంకటాపూర్ మండలానికి చెందిన సయ్యద్ ఇర్ఫాన్, పాల్వంచకు చెందిన సయ్యద్‌గౌస్ చర్ల మండలం నుంచి పశువులను తరలిస్తున్నట్లు తెలిపారు. పశువులను పాల్వంచ గోశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న పశువులు

ఆటల్లో ప్రావీణ్యం పొందాలి

భూపాలపల్లి రూరల్, మే 27 : ఆటల్లో ప్రావీణ్యం సంపాదించి ఉన్నత స్థానానికి ఎదగాలని భూపాలపల్లి సింగరేణి ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం అన్నారు. సోమవారం సాయంత్రం అంబేద్కర్ స్టేడియంలో సింగరేణి వేసవి క్రీడల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించగా ఆయన హాజరై మాట్లాడారు. సింగరేణి ఆధ్వర్యంలో ఏటా వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శిబిరంలో పాల్గొన్న ఉద్యోగులు, పిల్లలు ఆటల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో సింగరేణి డీవైపీఎం శ్యామ్ ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు మోటపలుకుల రమేశ్, ఐఎన్‌టీయూసీ నాయకులు జోగ బుచ్చయ్య, స్పోర్ట్స్ సూపర్ వైజర్ పర్వ శ్రీనివాస్, కోచ్‌లు శ్రీనివాస్ రెడ్డి, శరత్, ఐశ్వర్య పాల్గొన్నారు.

పారిశుధ్య విధులు పక్కాగా చేపట్టాలి

భూపాలపల్లి డీపీవో నారాయణరావు

మహదేవపూర్, మే 27 : గ్రామాల్లో పారిశుధ్య విధులు పక్కాగా చేపట్టాలని భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు కార్యదర్శులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలో పర్యటించి సెగ్రిగేషన్ షెడ్డు, స్మశాన వాటిక, డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను పరిశీలించారు. వర్మి కంపోస్ట్ తయారు చేసి విక్రయించి జీపీలకు ఆదాయం పెంచాలని ఆదేశించారు. క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నర్సరీలలో మొక్కలకు నీరందించి లక్ష్యం మేర నాటేందుకు సిద్ధం చేయాలన్నారు. ఆయన వెంట జీపీ కార్యదర్శి సమ్మయ్య, సిబ్బంది ఉన్నారు.

సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలిస్తున్న డీపీవో

ఘనంగా హేమాచలుడి నాగవెల్లి

మంగపేట మే 27 : హేమాచల లక్ష్మీనర్సింహస్వామి నాగవెల్లి, పెరుమాళ్లకు చక్రతీర్థం(చక్రస్నానం) కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఉదయం చతుస్థానార్చన, ఉత్సవ మూర్తులైన సతీసమేతంగా స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం సుదర్శన పెరుమాళ్లను పల్లకీలో కూర్చోబెట్టి చింతామణి సెలయేటి వద్దకు తీసుకొచ్చి చక్రస్నానమాచరింపజేసి, పూజలు జరిపారు. అనంతరం యాగశాలలో హోమాలు జరిపారు. సాయంత్రం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీనర్సింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను యాగశాల నుంచి కల్యాణ మండపంలోకి తీసుకొచ్చి ఆసీనులను చేసి, మంత్రోచ్ఛరణలతో నాగవెల్లి, ద్వాదశ ఆరాధనలు, పుష్పయాగం, నివేదన, మహా కుంభ ప్రోక్షణ క్రతువులు జరిపారు. దేవాదాయ శాఖ మహబూబాబాద్ డివిజన్ పరిశీలకురాలు కవిత దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇన్‌చార్జి ఈవో మహేశ్, మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, అర్చకులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అప్పగింత

కాటారం, మే 27 : సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేసినట్లు కాటారం ఎస్సై అభినవ్ తెలిపారు. ఈ మేరకు మండలంలోని నరిగే నిర్మల, పాగ రవీందర్ ఇటీవల తమ సెల్‌ఫోన్లను ఎక్కడో పోగొట్టుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆ సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని సోమవారం బాధితులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ ఎవరికైనా సెల్‌ఫోన్లు దొరికితే సమీపంలోని స్టేషన్‌లో అప్పగించాలని, లేదంటే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సులువుగా గుర్తిస్తామని తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి

చిట్యాల/కాటారం, మే 27 : నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి, కాటారం డీఎస్పీలు సంపత్‌రావు, రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం చిట్యాల మండలం చల్లగరిగ, కాటారం మండలంలోని పలు విత్తనాల దుకాణాలు, ఫర్టిలైజర్ షాపులను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగు మందులు అమ్మితే సహించేది లేదన్నారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, ఎరువులు, విత్తనాల ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని, లైసెన్స్ వివరాలు ప్రదర్శించాలన్నారు. రైతులు విత్తనాల సంచులు, రసీదులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని డీఎస్పీ సూచించారు. వారి వెంట చిట్యాల సీఐ మల్లేశ్ యాదవ్, ఎస్సైలు శ్రావణ్‌కుమార్, అభినవ్, ఏఈవోలున్నారు.

చిట్యాల : విత్తన దుకాణాలను తనిఖీ చేస్తున్న సంపత్‌రావు

మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కమిటీ

కృష్ణకాలనీ, మే 27 : అఖిల భారత పూర్వ సైనిక సేవా పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ కమిటీ ప్రధాన కార్యదర్శి సుబేదార్ మేజర్ పీఎస్ఎన్ స్వామి ఆధ్వర్యంలో సోమవారం మాజీ సైనికుల సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బేతోజు మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడిగా అభిషేక్‌గుప్తా, ప్రధాన కార్యదర్శిగా దుబాసి సాగర్, సంయుక్త కార్యదర్శిగా బొమ్మారపు లక్ష్మణ్‌రెడ్డి, కోశాధికారిగా గన్నారపు సురేశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు జిల్లాలోని మాజీ సైనికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సైనికులు జనార్దన్‌రెడ్డి, రత్నాకర్, రాజేందర్, సతీశ్, రఘు, మాలోత్ ఆశ తదితరులు పాల్గొన్నారు.

బేతోజు మురళీకృష్ణ